# INTERNATIONAL DAY OF THE GIRL CHILD

## 11.10.2021

On 11th October 2021 Women Studies Centre of K.B.N College has organized an event to celebrate the day of “International Day of the Girl Child”. For this event Smt. G. Prathibha Devi 5th Additional District Sessions Judge com Women Court, Vijayawada was our chief guest. On this day Smt. G. Prathibha Devi has discussed a lot of things regarding Laws and Acts. Along with that she motivated girl student as well as boy students with her speech. In her opinion Education alone is not sufficient for girls, along with education, Self Confidence, Capability and Maturity are also needed. In this Digital era the students must be very careful with the usage of technology. They should not misuse the technology .They should make use of it for the good of the society. She also said that boys must be good enough to protect the girls and they should feel the responsibility toward girls.

For this “International Day of the Girl Child” Sri. P.L. Ramesh, Vice-Principal, KBN college, Dr. G. Krishnaveni, IQAC Coordinator, Ms. R. Jayamma, Convenor for Women Studies Centre and Mrs. O. Sailaja, Co-Convener were also participated






## NEWSPAPER CLIPPINGS

**వన్‌టౌన్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఐదో అడిషనల్, జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి.ప్రతిభాదేవి మాట్లాడుతూ విద్యతో సామాజిక వికాసాన్ని సాధించవచ్చన్నారు. చట్టానికి సంబంధించి పలు అంశాలను విద్యార్థినులకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడారు. విభాగ కన్వీనర్ ఆర్.జయమ్మ, కో-కన్వీనర్ ఓ.శైలజ ప్రసంగించారు.

---

**వార్తాప్రభ**

### బాలికల సంరక్షణ అందరి బాధ్యత

### విజయవాడ ఐదో అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జీ ప్రతిభా దేవి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్11:-(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో బాలికల రక్షణ అందరి బాధ్యత అని విజయవాడ ఐదో అడిషనల్, జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జీ ప్రతిభాదేవి అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సు సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి జీ ప్రతిభాదేవి మాట్లాడుతూ విద్యతో సామాజిక వికాసాన్ని సాధించవచ్చన్నారు. అలాగే విత్యతో పాటుగా బాలికలు ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. డిజిటల్ యుగంలో ఉన్నా సమాజంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. బాలికల రక్షణకు చట్టాలు అనేకం అండగా ఉన్నాయన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్పా దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. చట్టానికి సంబంధించి పలు అంశాలను విద్యార్థినులకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సాహించేందుకు సమాజంలోని తల్లిదండ్రులు అన్ని వర్గాలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపడుతున్నా సమాజం అండగా ఉన్నప్పుడే వాటి అమలు పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల వికాసం, చైతన్యం తదితర అంశాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విభాగ కన్వీనర్ ఆర్.జయమ్మ కోకన్వీనర్ ఓ శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



---

**ఈనాడు**
epaper.eenadu.net

### బాలికల రక్షణ అందరి బాధ్యత

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** సమాజంలో బాలికల రక్షణ అందరి బాధ్యత అని విజయవాడ 5వ అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి.ప్రతిభాదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీసెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యతో సామాజిక వికాసాన్ని సాధించవచ్చన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పీఎల్.రమేష్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, కన్వీనర్ జయమ్మ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న 5వ అడిషనల్ సెషన్స్ జడ్జి ప్రతిభాదేవి

Date : 12/10/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo : 04

---

### బాలికల రక్షణకు అండగా చట్టాలు

**జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ప్రతిభాదేవి**

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సమాజంలో బాలికల రక్షణకు అందరూ అండగా ఉండాలని విజయవాడ ఐదో అడిషనల్, జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి.ప్రతిభాదేవి అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి ప్రతిభాదేవి మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటుగా ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు.




మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రతిభాదేవి

డిజిటల్ యుగంలో ఉన్నా సమాజంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. బాలికల రక్షణకు చట్టాలు అనేకం అండగా ఉన్నాయన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్పా దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. చట్టానికి సంబంధించి పలు అంశాలను విద్యార్థినులకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సాహించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల వికాసం, చైతన్యం తదితర అంశాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విభాగ కన్వీనర్ ఆర్.జయమ్మ కోకన్వీనర్ ఓ.శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**సాక్షి** Tue, 12 October 2021
https://epaper.sakshi.com/c/63693472

# బాలికల సంరక్షణ అందరి బాధ్యత

## -ఐదో అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి ప్రతిభాదేవి

**ప్రజాశక్తి - వన్‌టౌన్** : సమాజంలో బాలికల రక్షణ అందరి బాధ్యత అని విజయవాడ ఐదో అడిషనల్, జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి. ప్రతిభాదేవి అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, కెబిఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సు సోమవారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జి. ప్రతిభాదేవి మాట్లాడుతూ విద్యతో సామాజిక వికాసాన్ని సాధించవచ్చన్నారు. అలాగే విద్యతో పాటుగా బాలికలు ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. డిజిటల్ యుగంలో ఉన్నా సమాజంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. బాలికల రక్షణకు చట్టాలు అనేకం అండగా ఉన్నాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ప్రొత్సాహించేందుకు సమాజంలోని తల్లిదండ్రులు అన్ని వర్గాలు కృషి చేయాలన్నారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జీ.కష్ణవేణి మాట్లాడుతూ మహిళల వికాసం, చైతన్యం తదితర అంశాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విభాగ కన్వీనర్ ఆర్.జయమ్మ కో-కన్వీనర్ ఓ. శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

Tue, 12 October 2021
epaper.prajasakti.com/c/63704753